విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 26 నవంబర్ 2023 8పేజీలు

ప్రధాని పర్యటనలో ఏర్పాట్లు పకడ్బందీ: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి: : రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటన సందర్భంగా భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఈ నెల 26 నవంబర్ మరియు 27 తేదీలలో తిరుపతి జిల్లా కు విచ్చేయనున్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు చేపడుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కే ఎస్ జవహర్ రెడ్డి డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి తదితర రాష్ట్ర అధికారులతో తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ టీటీడీ ఈఓ తదితరులతో వర్చువల్ విధానంలో సమన్వయ సమావేశం నిర్వహించి సమీక్షించి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరావతి నుండి వర్చువల్ విధానంలో భారత ప్రధాన మంత్రి తిరుపతి జిల్లా పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జె.సి డి కె బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ భారత ప్రధాని తిరుపతి ఇంటర్నేషనల్ విమానాశ్రయం దగ్గర దిగినప్పటి నుండి తిరుగు ప్రయాణం వరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని, సంబంధిత అధికారుల సమన్వయ సమావేశం నిన్ననే నిర్వహించి విధులు కేటాయించామని తెలిపారు. ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్టు డాక్టర్లు ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, 108, సేఫ్ రూమ్, తదితరాలు ఏర్పాటు, అలాగే ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ ఏర్పాటు, తగినంత లైటింగ్ ఏర్పాటు, రవాణా శాఖ వాహనాల ఫిట్నెస్ చెక్, కమ్యూనికేషన్ ప్లాన్ ఇంటర్నెట్ టెలిఫోన్ సదుపాయాలు, శానిటేషన్ ఏర్పాట్లు, అవసరమైన చోట బ్యారికెడింగ్, రోడ్డు మరమ్మత్తులు చేపట్టడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. భారత ప్రధాని పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ రానున్న నేపథ్యంలో వాటకి సంబంధించిన ఏర్పాట్ల కొరకు అధికా రులకు విధులు కేటా యించామని అన్ని రకాల చర్యలు చేపడు తు న్నామని తెలిపారు. టీటీడీ ఈఓ మాట్లాడుతూ గౌ. భారత ప్రధాని తిరుమల చేరుకున్న పటి నుండి వారికి వారి సిబ్బందికి, సిఎం, గవర్నర్ గారికి వసతి, ఆహారం, దర్శనం అన్నీ ప్రణాళికా బద్ధంగా చేపడతామని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ తగినంత బందోబస్తుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

నేడు ప్రధాని మోడీ తిరుమల రాక

- స్వాగతం పలకనున్న సీఎం, గవర్నర్

భారీ భద్రతా ఏర్పాట్లు - ట్రయల్ రన్ నిర్వహణ

విశాలాంధ్ర - తిరుమల : భారత ప్రధాని నరేంద్ర మోడీ శ్రీవారి దర్శనార్థం ఆదివారం తిరుమలకు రానున్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రధాని మోడీ రాత్రి తిరుమలకు చేరుకుంటారు. తిరుమలలోని రచన అతిథి గృహంలో బసచేస్తారు. సోమవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. ఆదివారం సాయంత్రం ప్రత్యేకవిమానంలో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్న ప్రధాని మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, గవర్నర్ స్వాగతం పలకనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ, రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. తిరుమలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని పర్యటించే ప్రాంతాలలో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం దుండిగల్ ఎయిర్ పోర్ట్ నుండి

2లో

యస్వీయూ ఇన్చార్జి ఉపకులపతిగా

ఆచార్య సుందరవల్లి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతిగా వున్న ఆచార్య రాజారెడ్డి పదవీకాలం నిన్న సాయంత్రంతో ముగియ డంతో వారి స్థానంలో ఇంచార్జి ఉపకులపతిగా ఆచార్య జిఎం సుందరవల్లి ఈరోజు మధ్యాహ్నం పదవి బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఉన్న ఆమెకు ఇంచార్జి ఉపకులపతి బాధ్యతలను అప్పగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిన్న సాయంత్రం నిర్ణయం తీసుకోవడం తెలిసిన విషయమే. కాగా ఆచార్య సుందరవల్లి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి. ఆంగ్లశాఖలో ఆచార్యులుగా, విద్యార్థినుల హాస్టల్ వార్డెన్ గా , రెక్టార్ గా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఇన్చార్జి ఉపకులపతికి ఎస్వీయూ రిజిస్టార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ వారికి స్వాగ తం పలికారు. ఎస్ వి యు పాలకమండలి సభ్యులు ,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , డీన్లు, బోధన బోధ నేతర సిబ్బంది, పరిశోధకులు ,విద్యా ర్థులు ఉపకులపతి వారిని అభినందించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రారెడ్డి ,వివిధ విభాగాలకు చెందిన ఆచార్యులు ,బోధనేతర సిబ్బంది ఉపకులపతి వారి వెంట శ్రీ వేంకటేశ్వర విద్యాలయానికి వచ్చారు.

సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో హెచ్చుమీరుతున్న అవినీతి

విశాలాంధ్ర - కుప్పం: ప్రభుత్వం అవినీతి అంతమే లక్ష్యమనే నినాదం తో ముందుకు పోతుంటే కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా విరుద్ధంగా ఉంది. కుప్పం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి హెచ్చుమీరుతోంది అని, కుప్పం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలోని ప్రధానాధికారి అవినీతికి మేము తట్టుకోలేకపోతు న్నామంటూ వారి గోడు వెళ్ళబోసుకుంటున్నారు కుప్పం ప్రజలు. కుప్పం ప్రజల బాధను వింటుంటే చాలా క్లియర్ గా అర్థమవు తోంది నిర్దేశిత ఫీజులకే రిజిస్ట్రేషన్లు జరపాలని, అవినీతి అంతమే లక్ష్యం అంటున్న ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు అని. “కూడు గూడు గుడ్డ” అన్న పదాలు గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పేద, మధ్యతరగతి సామాన్య ప్రజలకు కూడు గూడు గుడ్డ అన్నవి ఎంత ప్రధా నమైనవి అన్నది మనందరికీ తెలిసిన విషయమే. అందులో ప్రధానమై నది గూడు (ఇళ్ళు) ఆ గృహ నిర్మాణాన్ని చేసుకోవాలంటే మాటల్లో చెప్పేటంత చిన్న విషయమేమి కాదు నేడు ఉన్న గృహ నిర్మాణ పనుల కర్చులు ఆకాశాన్ని అంటుతున్నాయి అని, ఇంటి నిర్మాణం మెటీరియల్ కొనాలంటే నేడు ఆస్తులు అమ్ముకోవాల్సిందే అని, ఇతర అవసరాల కోసం గానీ అమ్ముకోడానికి మనసొప్పక ఓ బ్యాంకులో తనకా పెట్టి లోన్ అమౌ ంట్ తో గృహ నిర్మాణం చేపట్టుకుం టున్నామని కుప్పం నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. మార్ట్ గేజ్ రిజి స్ట్రేషన్‌కి కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం ఇవ్వనిదే రిజిస్ట్రేషన్ జరగడం లేదని. లోన్ తీసుకొని కట్టడం ఒక భారమైతే ఈ లంచం వల్ల మాకు మరింత భారం అవుతోందం టున్నారు మార్ట్ గేజ్ రిజిస్ట్రేషన్ చేసుకొంటున్నారు కుప్పం ప్రజలు. ఆ అధికారికి లంచం ఇవ్వకపోతే మార్టేజ్ రిజిస్ట్రేషన్ చెయ్యరా ? సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో పర్సంటేజుల పర్వానికి ముగింపు ఎప్పుడు అని వారి బాధను వెళ్లబో సుకుంటున్నారు. ఇదే కాకుండా కుప్పం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగాలన్న సరే ముడుపులు చెల్లిం చుకోక తప్పదని, సబ్-రిజిస్ట్రార్ కార్యాల యంలో పెచ్చుమీరుతున్న అవినీతి కి చెక్ పెట్టాలని అవినీతిలో కూరుకుపోయిన ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని కుప్పం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తిరుమలలో కేంద్ర మంత్రి

గజేంద్ర సింగ్ షెకావత్

విశాలాంధ్ర - తిరుమల :: భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలోకేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. జీఎంఆర్ విశ్రాంతి గృహానికి చేరుకున్న ఆయనకు టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి, టీటీడీ ఈవో ఏ.వీ ధర్మారెడ్డి ఘనస్వాగతం పలికారు. కేంద్ర మంత్రి ఆదివారం ఉదయం స్వామివారిని దర్శించుకుంటారని టీటీడీ అధికారులు తెలిపారు.

27 నుండి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర

---- జిల్లా కలెక్టర్ ----

విశాలాంధ్ర -చిత్తూరు: కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం ఈ నెల 27 నుండి 6 ప్రచార వాహనాలతో 60 రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహణ పై జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్ రాజశేఖర్, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల ఎంపిడిఓ లు, ఇతర సంబంధిత మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై అవగాహన కల్పించడానికి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని రూపొందించిందని, ఈ కార్యక్రమం నవంబర్ 27 నుండి ప్రారంభం కానున్నదన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జెడ్పి సిఈఓ వ్యవహరిస్తారని, జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 6 నియోజకవర్గాలకు 6 విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో వాహనం ప్రతి రోజు రెండు పంచాయతీల్లో డిజిటల్ స్క్రీన్ లో వీడియోల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ షెడ్యూల్ ను ఎంపిడిఓ లకు పంపడం జరిగిందన్నారు. విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో అనుసంధానం చేసుకుని నిర్వహించాలన్నారు. ఎంపిడిఓ లు మండలాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన దయాళ్ అంత్యోదయ యోజన, పిఎం ఆవాస్ యోజన, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి ఎం పోషణ్ అభియాన్, జల్ జీవన మిషన్, స్వామిత్వ, జన ధన యోజన, జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం ప్రణామ్, నానో ఫెర్టి లైజర్ వంటి 17 సంక్షేమ పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ పథకాల ద్వారా ఇంకనూ లబ్ధి పొందేందుకు అర్హులు ఉంటే వారిని గుర్తించి నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొదట స్వాగతం తరువాత ప్రధానమంత్రి ప్రసంగం, సంకల్ప్ ప్రతిజ్ఞ, లబ్దిదారుల స్పందన, ప్రకృతి వ్యవసాయం పద్ధతులను ఆచరిస్తున్న రైతులతో ముఖాముఖి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గ్రామ స్థాయిలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధితో అభివృద్ధి చెందిన వారిని సన్మానించడం, విద్యార్థులచే క్విజ్ పోటీల నిర్వహణ, హెల్త్ క్యాంప్ ల నిర్వహణ, టిబి స్క్రీనింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీ లు

2లో

27 నుండి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి) ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి డాక్యుమెంటేషన్ లో భాగంగా ఫోటోలు, వీడియోలను సంబంధిత యాప్ నందు అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి సి ఈ ఓ మరియు వి బి ఎస్ వై నోడల్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి, డి ఆర్ డి ఏ, డ్వామా, హౌసింగ్ పి డి లు తులసి, గంగా భవానీ, పద్మనాభం, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మీ, డి పి ఓ లక్ష్మీ, పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డా. రాజశేఖర్ రెడ్డి, డి ఎస్ ఓ శంకరన్, డి ఎల్ డి ఓ రవి కుమార్, ఎల్ డి ఎం హరీష్, జిఎం డిఐసి చంద్రశేఖర్, నెహ్రూ యువ కేంద్ర కొ ఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చిన్నా రెడ్డి, మూర్తి, జిల్లా వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులు, మురళి కృష, ప్రభాకర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా మండలాల నుండి ఎం పి డి లు, మండల స్థాయి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ప్రధాని మోడీ తిరుమల రాక

(మొదటి పేజీ తరువాయి) ప్రత్యేక విమానంలో ప్రధాని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుండి రాత్రి 7:45 గంటలకు తిరుమల కు చేరుకుని రాత్రికి తిరుమలలో బస చేస్తారు. 27వ తేదీ సోమవారం తెల్లవారుజామున తిరుమలేశుని దర్శించుకుంటారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి తిరుగు ప్రయాణమవుతారు.అక్కడి నుండి ఉదయం 11:30 గంటలకు హాకీంపేట ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి సమన్వయంతో ప్రధాని మోడీ పర్యటనలో ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు ముందస్తు ప్రణాళికతో భారీ ఏర్పాట్లు చేపట్టారు.

మహిళలపై హింస ను నిర్మూలిద్దాం

---- ఏపీఎం శ్రీనివాసులు ----

విశాలాంధ్ర -బాలాయపల్లి : ఎక్కడ స్త్రీలు పూజించబడతారో ఆ దేశం సుభిక్షంగా ఉంటు oదని ఏపీఎం శ్రీనివాసులు అన్నారు.మండలకేంద్రంలోని వైస్సార్ కేపీ భవనం నందు శని వారం మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం ఏపీఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింస ను నివారించే oదుకు ప్రతి పంచాయతీ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక హింస, సైబర్ నేరాలు, మానసికంగా వేదించడం వంటి అంశాలతో పాటు మహిళల ఆర్థిక పురోగాభివృద్ధి,మహిళా సాధికారిత, ఆరోగ్యం, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో సీసీ లు ఇందిర, వెంకటరమణ, రాజ్యలక్ష్మి, వివిఎ లు మాధవి, మమత, సౌభాగ్య లక్ష్మి, భాగ్య, హారిక, కోమల, తదితరులు పాల్గొన్నారు.

జోరు వానలోనూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరించిన మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా అడుగడుగునా ఘన స్వాగతం ప్రతి ఇంటా ఆప్యాయ ఆహ్వానం! జోరు వానలోనూ హుషారుగా సాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా పుత్తూరు మండలం కృష్ణ సముద్రం సచివాలయం పరిధిలోని రామసముద్రం లో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉదయాన్నే చిరుజల్లులతో ప్రారంభమైనా జోరు వాన కురిసినా లెక్క చేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరించారు మంత్రి కృష్ణ సముద్రం సచివాలయం పరిధిలోని దళితవాడనందు రాత్రి పల్లెనిద్ర చేసిన మంత్రి ఉదయాన్నే గడప గడపకు కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి ప్రజలు అడుగడుగునా స్వాగత సత్కారాలతో ఘనంగా ఆహ్వానించి ఆమెతోబాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఇక్కడ మాకుఅన్నిచేస్తున్నమిమ్మల్నిమళ్ళీగెలిపించుకుంటామని ప్రజలు ఆమెను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో పుత్తూరు మండల ప్రజాప్రతినిధులు రాష్ట్ర డైరెక్టర్లు, కమిటీల చైర్మన్లు సభ్యులు అధికారులు, సచివాలయం కన్వినర్లు గృహసారధులు వాలంటీర్స్ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోల్తా పడిన ట్రాక్టర్ డ్రిల్లర్

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో శనివారం ట్రాక్టర్ డ్రిల్లర్ బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. ఫైర్ స్టేషన్ ఎదుట రహదారి నిర్మాణానికి అడ్డుగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగిస్తున్న సందర్భంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. తొలగించిన కరెంటు స్తంభం రోడ్డు కట్టంగా పడిపోయింది .నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో కరెంటు స్తంభాలను తొలగిస్తున్న సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో అతనికి ఎలాంటి గాయాలు కాలేదు.

ఆంధ్ర కి ద్రోహం చేసిన మోడీని అడ్డుకోండి

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటి కరణ చేయాదాన్ని వెనక్కి తీసుకుంటేనే మోడీ తిరుపతి లో అడుగుపెట్టాలి

విశాలాంధ్ర -తిరుపతి : మోడీ ఏపీ కి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నిరుద్యోగులు.స్థానిక తిరుపతి లో ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్యుల సమావేశం బైరగి పటేడా సిపిఐ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగింది .ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్.మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా విషయం లో మోసం చేసి చాయి వాళ పేరుతో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చేపి 9సంవత్సరాలు పై పడుతున్నా ఇంత వరకు దేశ వ్యాప్తంగా ఖాళీగా వున్నా ఉద్యోగాలను భర్తీ చేయకుండా, ఇదెయ్ తిరుపతి తారకరామ స్టేడియమ్ లో ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇష్టం వెనుకపడిన ప్రాంతలకి ప్రత్యేక నిధులు ఇచ్చి రాష్ట్రం లో ఐఐటీ, ఐజెర్, ఇతర కేంద్ర ఇన్సిట్యూట్ ని ఎర్పాటు చేస్తామని ఇదే తిరుపతి వేదిగక మాట ఇచ్చి ఇపుడు మళ్ళీ ఎన్నికలు సమయం వచ్చిందని దైవ దర్శనం పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నా ఆంధ్రుల ద్రోహి నరేంద్ర మోడీ రాకను అడ్డుకోవలిని ఈ సమావేశంలో పిలుపుని వ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, ఓంరాజ్,ప్రసాద్,వినయ్, యువ, ప్రీతీ, టౌన్ నాయకులు పాల్గొన్నారు.

పంట పొలాలలో పులి సంచారం

-భయభ్రాంతులకు గురవుతున్న రైతులు, గ్రామస్థులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధిలోని నాగయ్యగారిపల్లి పంట పొలాలలో శనివారం మధ్యాహ్నం పులి సంచరించినట్లు స్థానికుడు శివకుమార, చంద్రశేఖరనాయుడు తెలిపారు. తన పొలంలో నాటిన చొప్ప అడవి ఆవులు పడి మేసేస్తాయని స్థానికుడు శివకుమార్ నాయుడు అటు వైపు చూస్తుండగా మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో చొప్ప దాటుకుంటూ ఓ పెద్దపులి నడుచుకుంటూ వెళ్లినట్లు చూసి పక్కనే ఉన్న తన బాబాయ్ చంద్రశేఖర్ నాయుడు కు తెలపగా ఇద్దరు పులి వెళుతున్నట్లు నిర్ధారించుకుని స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డికి విషయం తెలిపారు. సర్పంచి సమాచారంతో అటవీ శాఖ అధికారులు పోలీసులు పులి సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో పులి సంచారం చేసినట్లు పెద్దగా కాలి ముద్రలు కనిపించలేదని అయినప్పటికీ ఈ రాత్రి రైతులు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు గ్రామస్థులకు సూచించారు. పోలీసులు అటవీ అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ధైర్యంగా ఉండాలని గ్రామస్థులకు మనోధైర్యం నింపారు. మరో సారి పెద్దపులి కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని వారు గ్రామస్థులకు తెలిపారు. గతంలో తమ గ్రామ పరిసరాలలో పులి తిరిగిన సందర్భాలు లేవని ప్రస్తుతం తమ ప్రాంతంలో పులి సంచరిస్తూ ఉండటంతో పొలాలు వైపుకు వెళ్ళటానికిభీతిగాఉందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

ఆర్టీసీ డ్రైవర్ల పై దాడులు చేయడం సిగ్గుచేటు

ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి అని చెప్పడానికి నిదర్శనం ఈ మధ్యకాలంలో ఆర్టీసీ డ్రైవర్లపై వరుస పెట్టి జరుగుతున్న దాడులే అందుకు నిదర్శనం డ్రైవర్ తన ప్రాణాన్ని రోడ్డుమీద ప్రాణంగా పెట్టి ఎంతోమంది అవసరాలు తీర్చడానికి రాత్రి అయినా పగలైనా ఎలాంటి సమయమైనా సందర్భం అయినా మన కోసం నేనున్నానని మన గమ్యస్థానానికి చేరవేసే వ్యక్తి డ్రైవర్ అలాంటి డ్రైవర్ల మీద వరసబెట్టి దాడులు జరుగుతున్న రెచ్చిపోయిన నడిరోడ్డు మీద కొడుతున్న వందల మంది గుమ్మిగూడి చూస్తున్నారే గాని దాడి చేసిన వారిని నిలవరించలేకపోతున్నారు పోలీస్ స్టేషన్లో కేసులు పెడుతున్న ఏదో ఒక నాయకుడు ఇలాంటి వెధవలకు సపోర్టు వచ్చి తీసుకెళుతున్నారు ఇప్పటికైనా వీరి మీద తగు చర్యలు తీసుకొని కఠినంగా శిక్షలు విధించాలి లేని పక్షంలో అన్ని రంగాల డ్రైవర్లను చైతన్యపరిచి సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు

లింగ వివక్షత రూపుమాపాలి: ఏపిఎం : కోమలాదేవి

విశాలాంధ్ర - పాకాల : సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాలని పాకాల వెలుగు సమాఖ్య ఏపీఎం కోమలాదేవి పేర్కొన్నారు. శనివారం వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కుల పరిరక్షణ కోసం ఎన్ని చట్టాలు అమలవుతున్నా ఇంకా వివక్షత కొనసాగుతూనే ఉన్నదని దీనిపై మహిళలందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలను బాలుర తో సమానంగా పెంచి, చదివించాలని, మహిళల పట్ల చిన్నచూపు , గృహహింసలపై మహిళలందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. ర్యాలీ అనంతరం మహిళ లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్రలు ,డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో ముందేస్తుగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు జయ చంద్రారెడ్డి దృశ్య మాలికలో విద్యార్థులతో రాజ్యాంగ దినోత్సవం గూర్చి క్లుప్తంగా వివరించారు జాతీయ రాజ్యాంగ దినాన్ని జాతీయ న్యాయ దినోత్సవం అని కూడా పిలుస్తారు , ఇది భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాప కార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26 న భారతదేశంలో జరుపు కుం టారు . 26 నవంబర్ 1949న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాం గాన్ని ఆమోదించింది మరియు ఇది 26 జనవరి 1950న అమల్లోకి వచ్చింది.భారత ప్రభుత్వం నవంబర్ 19 తేది న 2015లో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటి oచింది. అక్టోబర్ 11 తేదీన 2015 న ముంబైలో బిఆర్ అంబేద్కర్ యొక్క సమానత్వ స్మారక విగ్రహానికి శంకుస్థాపన చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రకటన చేశారు. 2021 సంవత్సరం అంబేద్కర్ 131వ జయంతి, రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.గతంలో ఈ రోజును లా డేగా జరుపుకునేవారు. 26 నవంబర్ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి మరియు అంబేద్కర్ ఆలోచ నలు మరియు ఆలోచనలను వ్యాప్తి చేయడానికి ఎంపిక చేయబడ ిందన్నారు ఈ కార్యక్రమంలో పద్మావతి, పురుషోత్తం, పిడి పద్మ లు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



విశాలాంధ్ర -తిరుపతి : ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు డిసెంబర్ 17, 18 ,19 తేదీల్లో మూడు రోజులు శ్రీకాళహస్తిలో జరుగుతున్నాయి. ఈ మహాసభలు జయప్రదం చేయాలని .ఏర్పేడు వద్ద గల ఎఫ్ సి ఐ జె డబ్ల్యు. సీ. కార్మికులతో కలిసి ఏఐటీయూసీ నాయకులు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య లు మాట్లాడుతూ ఏఐటీయూసీ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఈ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంపు,స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం ,కనీస వేతనం 26,000 ఇవ్వడం భవన నిర్మాణ కార్మికుల తరహాలో ఆటో. హమాలీ. వీధి వర్తక వ్యాపారులు అందరికి సంక్షేమ బోర్డు ఏర్పాటుపై అదేవిధంగా కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని . అసంఘటితరంగ కార్మికుల సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయబోతున్నామని ఈ మహాసభ విజయవంతం కోసం 17వ తారీఖున జరిగే పెద్ద ఎత్తున బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్. చంద్రశేఖర్ రెడ్డి. వైఎస్ మణి. నాయకులు మహేంద్ర ,మల్లికార్జున్. ం జె డబ్ల్యు సి (జగదీష్ వేర్ హౌస్ కార్పొరేషన్ లిమిటెడ్) కార్మికుల నాయకులు. కనికాచలం ,మణి. గురు బాలాజీ, పిచ్చిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి,రవి. మరియు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను

ప్రతి ఒక్కరు ఖండించాలి

: ఆర్.మీరా, కె.శ్రావణి

విశాలాంధ్ర - రేణిగుంట : మహిళలపై జరుగుతున్న దాడులు అమానుషం అని, ప్రతి ఒక్కరు ఖండించాలని, దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని విన్స్ ఆర్గనైజేషన్ స్థాపకులు ఆర్.మీరా, అడ్వకేట్ కె.శ్రావణి తెలిపారు. రేణిగుంట మండలం కరకంబాడి - తిరుపతి రహదారిశ్రీరామ కళాశాలలో మహిళలపై హింస, నిరోధక దినోత్సవం నుద్దేశించి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిలుగా విచ్చేసిన ఆర్.మీరా, కె.శ్రావణిలు మాట్లాడుతూ మహిళలు పై జరుగుతున్న దాడులు అమానుషం అని, ప్రతి ఒక్కరు వాటికి వ్యతిరేకంగా పోరాడాలని తెలియచేసారు. మహిళల మీద దాడి చేస్తున్న ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెప్పాలని అందుకు చట్టం లో చాలా సెక్షన్స్ ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి , డైరెక్టర్స్ మన్నెం .రామసుబ్బారెడ్డి , మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర, ఉమెన్ ఎంపవర్మెంట్, ఉమెన్ ప్రొటెక్షన్ మరియు జాతీయ సేవ విభాగం నిర్వాహకులు చంద్రకళ, గ్రీష్మ, యెస్. చక్రిశ్రీధర్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

మాతమ్మ పంచలోహ విగ్రహాలు తయారీ కోసం ఎమ్మెల్యే 50 వేలు వితరణ

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని గణేశ్వర పురం గ్రామ పంచాయతీ లక్ష్మీపురం ఆది ఆంధ్ర వాడ లోని మాతమ్మ గుడి లో పంచలోహ విగ్రహాల తయారీ కోసం శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం తన కుమారుడు హర్షిత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ కార్యనిర్వహకులకు అందించడం చేశారు. ముందుగా హర్షిత్ రెడ్డి ఆలయం వద్దకు చేరుకుని మాతమ్మ అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయం నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు టీ సిద్ధముని రెడ్డి ,జడ్పిటిసి ఢిల్లీ రాణి కుమార్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు ముచ్చేలి భాస్కర్ రెడ్డి , ఎంపీటీసీ రాజేష్ , పురుషోత్తం నాయుడు ,పంచాయతీ అధ్యక్షులు బాబు నాయు డు, భాస్కర్ నాయుడు ,ఈశ్వర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కట్టా సుధాకర్ రెడ్డిని పరామర్శించిన ఎంఎల్ఏ కిలివేటి

విశాలాంధ్ర-నాయుడుపేట : వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డిని ఆయన నివాసంనందు శనివారం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. సుధాకర్ రెడ్డి ఇటీవల ఆపరేషన్ చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే.ఈసందర్భంగా వారి ఇరువురు నియోజకవర్గం లోని పలు అంశాలను చర్చించుకున్నట్లు తెలుస్తుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలసికట్టుగా పనిచేసి నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలో వైయస్సార్ సిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోని మరలా రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని సుధాకర్ రెడ్డిని సంజీవయ్య కోరినట్లు గెలుస్తుంది. గత కొద్దికాలంగా శాసనసభ్యులు సంజీవయ్య వైఖరిపై కినుక వహించిన సుధాకర్ రెడ్డిని శాంతింపచేసేందుకే ఈచర్చలు సంజీవయ్య జరిగినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ:- మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి రగ్బీ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కే.రమణయ్య, శని వారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాసంలో 13 తెదిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీ లకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ జరిగింది .అందులో భాగంగా పాఠశాల క్రీడాకారులు బాలుర విభాగంలో భరత్,శీను, బాలికల విభాగంలో యామిని,ముని లక్ష్మి,అనిత,అశ్వినిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. ఈ నెల 19 తేదీన కర్నూలులో నిర్వహించిన నిర్వహించిన రాష్ట్రస్థాయిపోటీలలోపాల్గొని ఉత్తమ స్థాయి ప్రతిభ కనబరచడం జరిగింది.ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో ఆర్.భరత్ అనే విద్యార్థి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిఎన్కండ్రిగ జాతీయస్థాయిలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టు ఎంపికకు పోటీలలో ఉత్తమ ప్రతిభ ఆధారంగా ఎంపికవ్వడం జరిగిందన్నారు, భరత్ అనే విద్యార్థి వచ్చేనెలలో మహారాష్ట్రలోని పూణే పట్టణంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు.ఈ ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయుడు కె .రమణయ్య మరియు ఉపాధ్యాయ బృందము అభినందించడం జరిగింది. పిడిలు కిషోర్, మస్తాన్ వ్యాయామ ఉపాధ్యాయులు కృషితో జాతీయ స్థాయి ఎంపికకు, విద్యార్థులు వెళ్లడం హర్షదాయకమన్నారు.

రాజ్యాంగంపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలి

విశాలాంధ్ర - పాకాల : భారత రాజ్యాంగంపై విద్యార్థులలో అవగాహన ఉండాలని పాకాల మండలం మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు. శనివారం మొగరాల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుమలత అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం యొక్క ఆవశ్యకత అందులోని చట్టాల గురించి విద్యార్థి దశ నుండి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. దేశ పరిపాలనలో రాజ్యాంగం యొక్క పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బొజ్జనత్తం పుత్తూరు మండలం నందు దాత ఎస్.ఆనంద్ చేత పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ భోజనం ప్లేట్లు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత ఎస్. ఆనం ద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ భారతి, ఉపా ధ్యాయులు ఎ కేశవులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్. శాంతి, తల్లిద ండ్రులు పాల్గొనడం జరిగింది. దాతకు పాఠశాల తరపున కృతజ్ఞతలుతెలియజే యడంజరిగింది ఈకార్యక్రమంలోతదితరుపాల్గొన్నారు.

గ్యాస్ పైప్ లైన్‌తో తప్పని అవస్థలు

విశాలాంధ్ర - గూడూరు : గ్యాస్ పైపు లైను తవ్వకాలతో గూడూ రు ఒకటవ, రెండో పట్టణ పరిధిలో అడుగడుగునా ట్రాఫిక్ కు అం తరాయం కలుగుతోంది. శనివారం ఉదయం పనులకు వెళ్లేందుకు బయలుదేరి ట్రాఫిక్ లో ఇరుక్కుని పలువురు ఉద్యోగ స్తులు, ప్రజలు అవస్థలు పడ్డారు. ఐసీఎస్ రోడ్డులో తవ్విన గుంత లలో ఆటోలు, ఇతర వాహనాలు దిగబడిపోతున్నాయి. పదిమంది కలిసి నెట్టాల్సిన పరిస్థితి నెలకొంటోంది. పట్టణంలో అన్నిచోట్లా ఇదే దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించడం లేదు. ఇకనైనా సం బంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జర్నలిస్టు కాలనీలో చోరీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణంలోని జర్న లిస్ట్ కాలనీ లో ఆత్మకూరు సురేష్ ఇంట్లో చోరీ జరిగింది. ఈ విష యాన్ని ఆలస్యంగా తెలుసుకున్న బాధితుడు సురేష్ రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చోరి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యుత్ తీగలు, టకారాలు, గడ్డపారలు, ఫ్యాన్లు అపహరించినట్లు, వీటి విలువ సుమారు పదిహేను వేల రూపా యలుంటుందన్నారు. కేసు నమోదు చేసుకున్న రెండవ పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ కు విశేష స్పందన

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలంలోని గోవర్ధనపురం జడ్పీ హైస్కూల్ సమీపంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన వాలీబాల్ టోర్నమెంట్ కు చుట్టుప క్కల ప్రాంతాలు ,జిల్లాల నుండే కాకుండా కర్ణాటక ,తమిళనాడు నుండి కూడా వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనడానికి విచ్చేసిన జట్లు. శుక్రవారం యువ నాయకులు యువ ప్రజా ప్రతినిధుల మధ్య అట్టహాసంగా ప్రారంభమైన టోర్నమెంట్ శనివారం సాయంత్రం వాలీబాల్ పోటీల్లో ఇతర రాష్ట్రాల నుండి కూడా పాల్గొంటున్న విశేషం. ఈ సందర్భంగా వరదయ్యపాలెం మాస్టర్ కుమా ర్, గోవర్ధన్ పురం పీఈటి మాస్టర్లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సత్యవేడు నియోజ కవర్గంలో మరీ ముఖ్యంగా వరదయ్యపాలెం మండలంలో వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు యువకులు, జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారని ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతి నిధులు అధికారులు గమనించి మండలంలో ఎక్కడైనా సరే ప్రభుత్వ భూమి ఉంటే ఆ ప్రదే శంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి వారికి ప్రోత్సహించే విధంగా ముందడుగు వేయాలని తద్వారా విద్యార్థులలోని క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో రాణించే విధంగా తీర్చి దిద్ది అవకాశాలు ఉన్నాయని వెంటనే జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకుని వెళ్లి క్రీడా మైదానాని ఏర్పాటు చేసే దిశగా క్రీడాకారులను ప్రోత్సహించాలని స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు.

పేదవారికి సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

విశాలాంధ్ర-గుడుపల్లి: మండల పరిధిలోని దాసమనిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గౌరవనీయులుఎమ్మెల్సీ, కుప్పం ముద్దుబిడ్డ భరత్ మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ కీ జగన్ ఎందుకు కావాలి, వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రజలకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల్లో భాగంగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా అలాగే పరోక్షంగా లబ్ధి చేకూర్చే విధంగా మన ప్రభుత్వ పాలన సాగిందన్నారు. కులం, మతం ,ప్రాంతం,వర్గ,పార్టీ తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి కాబట్టి ఆంధ్రప్రదేశ్ కి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, మా నమ్మకం నువ్వే జగనన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరులో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలకు ఉన్నటువంటి చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలకు సంబంధించిన చట్టాలు వివరాలు తెలియజేయడమైనది పని ప్రదేశాలలో మహిళల పై జరుగుతున్న లైంగిక హింస వేధింపుల నివారణ చట్టం అమలు గురించి తెలియజేయడమైనది. అంతేకాక ఇంటిలో ఆడ బిడ్డను మగ పిల్లవాడిని సమానంగా చదివించాలని వారికి జరిగే బర్తడే ఫంక్షన్లను సమానంగా జరపాలని కోరడమైనది .తదుపరి ఇంటిలో తల్లిని గౌరవించండి బయట ప్రతి మహిళను గౌరవించండి చదువులు స్త్రీ పురుషులు సమానమే అని ఏ పి .యమ్ యం మమతా వివరించడం జరిగింది. ఈ దినం జరిగినటువంటి మహిళలకు సంబంధించిన అందరూ సమానమే అనే కార్యక్రమం మీద ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి తాసిల్దార్ ప్రమీల ఎంపీడీవో ఎంఈఓ మరియు ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు ఆరోగ్యశాఖ వారు సచివాలయం సిబ్బంది హై స్కూల్ స్టూడెంట్స్ మరియు ఈ కార్యక్రమాన్ని విజయ పదంలో నడిపించుటలో సంఘమిత్రాలు, సంఘ సభ్యులు అనేకమంది మహిళలు ఈ కార్యక్రమానికి హాజరైనారు ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలైన జిల్లా పరిషత్ అంటే జడ్పిటిసి మరియు జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యులు సుమన్ కుమార్ మరియు కన్వీనర్ సొరకాయలు గారు మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ హాజరైనారు వీరే కాక పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో కూడా హాజరై మాట్లాడడం జరిగింది తర్వాత ఏపీఎం మమత సిసి నాగేంద్రరావు సిసి రాజేశ్వరి సిసి మురళి సీసీ సురేష్ అందరు సంఘమిత్రాలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తరువై భాగంగా అందరూ ఆడపిల్లల రక్షించాలని ఎక్కడైతే మహిళలను పూజిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని నమ్మకంతో అందరు అమ్మను ప్రేమించండి అనే నినాదంతోకోనేటి సుమన్ కుమార్ ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయండి : టిడిపి

విశాలాంధ్ర - రామకుప్పం : ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ బూత్ ల వారిగా అసంపూర్తిగా ఉన్న బూత్ లను వెంటనే పూర్తి చేయాలని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ముని రత్నం మాజీ ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు మరియు మండల తెదేపా అధ్యక్షుడు ఆనందరెడ్డి పిలుపునిచ్చారు శనివారం మండల కేంద్రమైన రామకుప్పం మేజర్ గ్రామపం చాయతీ లోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు ఏదైనా కారణాల వల్ల ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తికాకుండా ఉన్న వాటిని అందరూ సమన్వయంతో పనిచేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, రామకృష్ణప్ప, చలపతి, పట్ర నారాయణాచారి, చిన్నికృష్ణ , నియాజ్ అహ్మద్ , విజయ్ కుమార్ రెడ్డి, ఆదిల్ బాషా, వెంకటాచలం, సురేష్, సుబ్రీ , బాలు, తదితరులు పాల్గొన్నారు.

చేనేతన్నలకు సబ్సిడీ వెలుగులు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : నూలు పోగును నమ్ముకున్న నేతన్నలకు వైఎస్సా ర్సీపీ ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తున్నదని రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు అన్నారు. రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర బాబు సూచనలతో చేనేత లకు 100 యూనిట్ ల విద్యుత్ సబ్సిడీ గురించి చేనేత కార్మిక యూనియన్ నాయకుల దృష్టికి తీసుకోచ్చారు.ఇప్పటికే నేతన్న నేస్తం పథకం ద్వారా స్వంత మగ్గం ఉన్న వారికి పనిముట్ల ఆదునీకరణ కొఱకు ?24000/- అందిస్తున్నారు.నేరుగా లబ్ధిదారులు ఖాతాలో జమ చేస్తూ, దళారీ వ్యవస్థను అరికట్టారు.100 యూనిట్ల సబ్సిడీతో చేనేతలకు మరో వరం అని డైరెక్టర్ తిలక్ అన్నారు.దరఖాస్తులను దేవాంగ కార్పొరేషన్ ద్వారా డైరెక్టర్, ఏపీఎస్పిడిసిఎల్ డిడిఈ చంద్రనాయక్ కు,స్థానిక ఏఈ శివప్రసాద్,అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ మీడియా సలహాదారు గుత్తి త్యాగరాజు సమక్షంలో అందజేశారు.అనేకమంది మాస్టర్ వీవర్స్ వద్ద షెడ్ మగ్గాల ద్వారా,చేనేత ఉప వృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నారు.వారి గురించి కూడా ప్రభుత్వం దృష్టికి చైర్మన్ ద్వారా తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం సచివాలయం కన్వినర్ పీవీ రమేష్,చేనేత కార్మిక యూనియన్ నాయకులు జక్కలమున స్వామి, మాచర్ల శేఖరయ్య,బుర్ర కృష్ణమూర్తి,గులపల వెంకటరమణయ్య,కూర్మా రాజబాబు,కొంపల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్యూ జిల్లా 16వ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లా 16వ మహాసభ స్థానిక గూడూరులో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సునీల్ కుమార్ తెలిపారు. శనివారం గూడూరు పట్టణంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థి సంఘ నాయకులు హాజరవు తారన్నారు. విద్యా రంగానికి సంబంధించి అనేక రకాల సమస్యలపై ఈ మహాసభలలో నిర్ణయం తీసుకుంటారన్నారు. దేశంలో విద్యారంగం అనేక రకాల సమస్యలతో ఉందన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత హిందూ మతోన్మాదం పేరుతో విద్య కార్పొరేటర్ కబంద హస్తాలలో చిక్కుకుందన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ముఖ్యమైన పాఠ్యాంశాల తీసి రామాయణం, భారతం, జ్యోతిశాస్త్రం పాఠ్య పుస్తకాలలో చేర్చారన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ ఇంచార్జ్ పీ. చరణ్, జిల్లా కమిటీ సభ్యులు షేక్. వశీం, వినోద్, హరి, జమీర్ భాయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

అట్రాసిటీ కమిటీ సభ్యుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు నన్నూరు వెంకట రమణయ్య సతీమణి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు శనివారం గూడూరు రెండవ పట్టణంలోని రమణయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని బరోసా ఇచ్చారు.

ఛాయాపురంలో శని త్రయోదశ పూజలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువుకు సమీపంలోని చాయాపురంలో వెలసి ఉన్న శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చకులు ఉంగరాల సుబ్రహ్మణ్యం స్వామి ఛాయాదేవి సమేత శని భగవానునినీ సుప్రభాత సేవతో మేల్కొలిపారు. నిత్య పూజలు చేశారు. త్రయోదశి సందర్భంగా పలువురు భక్తులు తైలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శని గ్రహ దుష్ప్రభావం నుంచి విముక్తి పొందటానికి భక్తులు నువ్వులను స్వామివారికి నైవేద్యంగా సమర్పి ంచి , దీపాలు వెలిగించారు చేపట్టారు. నవగ్రహ దోష నివారణ, శాంతి హోమాలు, అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అభయ హస్త ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శని త్రయోదశి నాడు శనీశ్వర భగవానునికి నువ్వుల తైలాభిషేకం నిర్వహించటంలో ఉన్న ప్రత్యేకతను అర్చకులు ఉంగరాల సుబ్రమణ్య స్వామి భక్తులకు వివరించారు. శని ప్రభావం గురించి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సందేహ నివృత్తి చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక ర్యాలీ

విశాలాంధ్ర - నారాయణవనం :స్థానిక మండల కేంద్రంలోని నారాయణ వనం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలకు ఉన్నటువంటి చట్టాల గురించి అవగాహన రాలి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ మండల కన్వీనర్ సొరకాయలు సర్పంచ్ శారద గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎమ్ మమత మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాలలో మహిళల పై జరుగుతున్న లైంగిక హింస వేధింపుల నివారణ చట్టం అమలు గురించి తెలియజేశారు. అంతేకాక ఇంటిలో ఆడ బిడ్డను మగ పిల్లవానిని సమానంగా చదివించాలని వారికి జరిగే బర్తడే ఫంక్షన్లను సమానంగా జరపాలని కొనియాడారు. .తదుపరి ఇంటిలో తల్లిని గౌరవించండి బయట ప్రతి మహిళను గౌరవించండి చదువులు స్త్రీ పురుషులు సమానమే అని ఏ పి ఎమ్ కొనియాడారు . అనంతరం మహిళలకు సంబంధించిన అందరూ సమానమే అనే కార్యక్రమం మీద ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ మండల కన్వీనర్ సొరకాయలు సర్పంచ్ శారద గణేష్ పంచాయితీ ఈఓ ఏపీఎం మమత సిసి నాగేంద్రరావు సిసి రాజేశ్వరి సిసి మురళి సీసీ సురేష్ అందరు సంఘమిత్రాలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.

తెలుగుదేశంతోనే ప్రజలకు మంచి భవిష్యత్తు

-గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఆయన తొట్టంబేడు మండలం కాసరంలో 'బాబు ష్యూరిటీ.. .భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. గాలి చలపతినాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా టీడీపీ తన మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను తెలియచేశారు. మహిళల కు బస్సులో ఉచిత ప్రయాణం, ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు, ప్రతి కుటుంబంలో ఆడబిడ్డలకు నెలకు రూ.1,500 వంతున ఆర్థిక సాయం అందజేయడం వంటి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. తెలుగుదేశం, జనసేన పార్టీల సమన్వయంతో పార్టీని ముందుకు తీసుకువెళ్లి ప్రజల్లో వైసీపీ అరాచక విధానాలను అరికట్టే విధంగా ముందుకు సాగాలని కోరారు. ఇప్పటికే గ్రామాలలో పింఛన్లు తీసివేయడం, రేషన్ కార్డులు తొలగించడం, ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించడం, ఎవరైనా హక్కుల కోసం పోరాడితే వారిపై కేసులు బనాయించడం చేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ నేపథ్య ంలో టీడీపీ శ్రేణులు సంయమనంతో ఉండాలన్నారు. జరుగుతున్న పరిణామాలను ప్రజలకు వివరించా లని కోరారు. టీడీపీ, జనసేన కూటమి విజయం కోసం ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, టీ ఎన్ టీ యూసీ అధ్యక్షులు చింత గింజల సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, దివ్య, రత్నయ్య నాయుడు, మాజీ ఎంపీటీసీ మాధవయ్య, భాస్కర్, రాజయ్యనా యుడు, నారయ్య, అడపాల రాఘవులు, మస్తాన్, గోపాలయ్య, రత్నమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని లయోలా కళాశాలలో ఆదివారం నిర్వహించనున్న ఏఐటీయూసీ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య కోరారు. శనివారం గూడూరు సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రథమ మహా సభలకు జిల్లా స్థాయి ఏఐటీయూసీ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జీ. శశి కుమార్, కే. నారాయణ, సీపీఎల్, యాకోబు, కృష్ణ, శ్రీనివాసులు, తాహీర్, సుధీర్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై వేధింపులు ఆగాలి

విశాలాంధ్ర - పాకాల : సమాజంలో మహిళలపై వేధింపులు ఆగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మొహిద్దీన్ భాష తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మొహిద్దీన్ భాష అధ్యక్షతన మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని బాలికలు , మహిళలపై లైంగిక వేధింపులు , గృహహింస అరికట్టడానికి సమాజంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలన్నారు. స్త్రీలు గౌరవింపబడి సమాజంలో స్త్రీ , పురుషులు సమానంగా ఉన్నప్పుడే దేశం నిజమైన పురోగతి సాధించినట్లని చెప్పారు. మహిళా విభాగం సమన్వయకర్త డాక్టర్ మాధవి మాట్లాడుతూ మహిళా సాధికారికత వల్లనే లింగ వివక్షత ,మహిళలపై వేధింపులు తగ్గించవచ్చునని, సమాజంలో స్త్రీలపై అరికట్టడంలో విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చిట్టి కళావతి, రమణమ్మ , విష్ణు ప్రియ, లక్ష్మీ ప్రసన్న , విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థ బాగున్నప్పుడే

సమాజంలోని వ్యక్తులు అభివృద్ధి

----- న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి -----

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కుటుంబ వ్యవస్థ బాగున్నప్పుడే సమాజం వ్యక్తులు అభివృద్ధి పయనంలో ప్రయాణిస్తారని న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం, అక్కుర్తి గిరిజన కాలనీలో ఎస్ఓఎస్ చిల్డ్రన్స్, ప్రజా సాధికారిక ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత హక్కులపై అవగాహన సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ బాగున్నప్పుడే సమాజం వ్యక్తులు అభివృద్ధి పయనంలో ప్రయాణిస్తారని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న కుటుంబ సమస్యలు న్యాయ నిపుణులచే సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎవరికైనా సమస్యలు ఏర్పడినప్పుడు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ట్రస్ట్ ప్రతినిధి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్త్రీ విద్య అభ్యసించి నప్పుడే సమాంం పట్ల అవగాహన సమస్యలు ఏర్పడినప్పుడు ఎదుర్కొనే ధైర్యం, పరిష్కార మార్గాలు చేసుకోగలరని తెలిపారు. కిశోర బాలికలు 18 సంవత్సరాలు దాటితే గాని వివాహాలు చేసుకోవద్దని, బాల్య వివాహాలు నేరమని, అందువలన శారీరిక సమస్యలు ఆరోగ్య సమస్యలు చిన్నవయసులోనే కుటుంబ భారం మోయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పుష్పలత, సురేష్, ఎస్ఓఎస్ బాలల కోఆర్డినేటర్ జీనత్, యానిమేటర్ కాటమ్మ, అంగన్వాడి టీచర్ సుబ్బలక్ష్మి, పలువురు గ్రామస్తులు, మహిళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తెంచిన భారీ వాహనం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం కదూరు సచివాలయ పరిధిలోని గూడలి వారి పాలెం గ్రామంలో బల్కర్ భారీ వాహనం, గ్రామీణ ఇరుకు రోడ్లలో ప్రయాణించడం వలన విద్యుత్ తీగలు తెగిపడినవి. డ్రైవర్లు వాహనాలను వదిలి పరారీ అయినట్టు గ్రామస్తులు తెలిపారు. వాహనాలు నడిరోడ్డులో ఉండుట వలన బైకు పోవడానికి సైతం ఇబ్బందులు పడుతున్నారు.వెళ్లడానికి వీలు లేదు విద్యుత్ అందుకున్న ఏ ఈ శివప్రసాద్, తన సిబ్బంది ని ఘటన స్థలానికి పంపి,తగు చర్యలకు ఆదేశించినట్టు తెలిపారు.రాకపోకలు స్థంభించింది.

నేడే భారత రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర - నారాయణవనం : స్థానిక మండల కేంద్రంలోని నారాయణవనం బైపాస్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవం సంబరాలు ఉదయం 9 గంటలకు ఘనంగా జరుగుతుందని మండల కన్వీనర్ సొరకాయలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యవేడు శాసనసభ్యులు కోనేటి. ఆదిమూలం ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నారాయణవనం జడ్పీటీసీ జడ్పీ ఫైనాన్స్ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ నారాయణవనం ఎంపీపీ పి దివాకర్ రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి గ మరియు ఆర్ డి ఏకాంబరం పాల్గొననున్నారు. కావున డిసిసిబి డైరెక్టర్, కో-ఆప్షన్ మెంబర్, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు అని తెలిపారు .

పిల్లల మేధస్సు పెంపొందించే ఒక యాగం అబాకస్

ఆర్కే అబాకస్ చైర్మన్ ఆర్కేరెడ్డి - ఘనంగా జిల్లా స్థాయి అబాకస్ పోటీలు

---- ఆర్.కె.అబాకస్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం ----

విశాలాంధ్ర - తిరుపతి : ఆర్.కె.అబాకస్లో శిక్షణ తీసుకునే ప్రతి విద్యార్థి భవిష్యత్ బాధ్యత తమదేనని, విలువలతో కూడిన శిక్షణ, పిల్లల మేధస్సు పెంపొందించే ఒక యాగం అబాకస్ అని ఆర్కే అబాకస్ చైర్మన్ ఆర్కేరెడ్డి తెలిపారు. ఆర్.కె.అబాకస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అబాకస్ పోటీలను నిర్వహించారు. మొదటి రోజు స్థానిక అన్నారావు సర్కిల్ నందు గల ఆర్.కె.అబాకస్ శిక్షణ కేంద్రంలో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రెండవ రోజు శనివారం యం.ఆర్. పల్లి సర్కిల్లో వున్న ఆర్.కె. అబాకస్ ప్రధాన శిక్షణా కేంద్రంలో విభాగాల వారిగా విజేతలను నిర్ణయించారు. ఫలితాల ఆధారంగా నిర్ణయించిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం, సర్టిఫికెట్లను అందజేశారు. స్థానిక యూత్ హాస్టల్ నందు జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి అట్టహాసంగా విభాగాల వారిగా బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసినట్లు ఆర్కే అబాకస్ ఛైర్మన్ ఆర్కేరెడ్డి తెలిపారు. మూడవ విభాగంలో రనీషా, యస్వంత్, జయదీప్, వశీకర్ క్రిష్ణ విజేతలుగా నిలిచారు. నాల్గవ విభాగానికి గాను కుందన్ ప్రతీష్రెడ్డి, కుషాల్ ఎంపికయ్యారు. అదే విధంగా ఐదవ విభాగానికి గాను సాత్విక్ రెడ్డి, సాల్మాన్, హర్షిత్ విజేతలుగా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులందరికి స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను అతిథుల చేతుల మీదుగా అందించామని, ప్రతి విద్యార్థికి సామాజిక స్పృహ, సమాజ సేవా దృక్పథం ఉండాలని, అలవర్చుకోవాలని, వివిధ పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీ డిఫెన్స్ అకాడమి అధినేత జివి శేషారెడ్డి, శ్రీ భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుమతిరెడ్డి, విశ్వం గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డిలు హాజరై బహుమతులు ప్రదానం చేసి, విద్యార్థులకు తమ విలువైన సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ ఓం ప్రకాష్రెడ్డి, ఎస్వీయూ సైకాలజి ప్రొఫెసర్ హరిక్రిష్ణ, స్వామి వివేకానంద కన్యాకుమారి తెలుగు ప్రాంత సహ ప్రముఖులు మారుతీ మోహన్రెడ్డి, రమేష్, రఫీ, లక్కు ప్రేమానంద రెడ్డి, వినయశ్రీ, సంస్థ డైరెక్టర్ ఆర్కే విమలారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ నాయకుల పర్యటన

విశాలాంధ్ర-గుడుపల్లి: గుడిపల్లి మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ముమ్మరంగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముని రాజు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అగరం, కుప్పిగానిపల్లి గ్రామ పంచాయతీలలో గడపగడపకు వెళ్తూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని లక్ష మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రజల్లో మమేకమై తెలుగుదేశం పార్టీ ఆదరించాలని సూపర్ సిక్స్ పథకాలనుమహిళలకు,ప్రజలకు వివరిస్తూ ప్రతిరోజు గ్రామాలలో పర్యటిస్తున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా అగరం మాజీ సర్పంచ్ చలం గారు,కొత్తపల్లి గ్రామ పెద్దవెంకటేష్,జిల్లా లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ వాసు,వైస్ సర్పంచ్ వెంకటేష్ గారు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణ సమీపంలోనే మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులు మొదటి అంతర్జాతీయ సదస్సును కళాశాలలోని అన్ని విభాగాల వారిచే ఏర్పాటు చేసినట్లు ఇందులో భాగంగా టెక్నికల్ సెషన్స్ జాతీయ అంతర్జాతీయ వర్క్ షాప్ లు సెమినార్లు ఏర్పాటు చేసినట్లు ఈ సదస్సు లో కళాశాల అధ్యాపకులు ఫైనల్ బీటెక్ విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఈ అంతర్జాతీయ సదస్సును మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాల వారు విజయనగరంలోని ఎల్ ఈ ఎన్ డి ఐ ఇంజనీరింగ్ కళాశాల యు ఎస్ ఏ లోని కాలిఫోర్నియా స్టేట్ యూనివర్సిటీ వారితో కలిసి సంయుక్తంగా ఈ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందనితెలిపారు. సదస్సును అనంతపురంలోని జె ఎన్ టి యూనివర్సిటీ డైరెక్టర్ సురేష్ బాబు ప్రారంభించగా తిరుపతి ఐఐటీ లోని మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ఈ అనిల్ కుమార్ ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో 482 రీసెర్చ్ పేపర్లు రాగా అందులో 80 పేపర్లు సదస్సులో బెంగళూరులోని న్యూ హార్జ్ న్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రాజేష్ ముఖ్య ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు,చైర్మన్ ఎంఆర్ సునీల్,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి,ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణారెడ్డి, హెచ్ ఓ డి లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు సీఎం కావాలని అయ్యప్ప భక్తుల దీక్ష

విశాలాంధ్ర - పలమనేరు : చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, అదేవిధంగా మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఈ దఫా ఎన్నికలలో అఖండ మెజారిటీతో గెలిచి తిరిగి మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ పలమనేరు నియోజకవర్గం కొలమాసన పల్లికి చెందిన సెల్వరాజ్, దేవేంద్ర, గంగాధర్, ధనుష్, రూపేష్, శివ తదితరులు అయ్యప్ప మాల ధరించి దీక్ష చేపట్టారు. శబరిమల యాత్రకు వెళ్లిన వారు అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కోరికలు కోరుకున్నారు.

సొంతింటి కలలను సొంతం చేసుకోండి : కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - నాయుడు పేట: అర్హత కలిగిన పేదలు తమ సొంత ఇంటి కలలను సొంతం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కోరారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో బిరదవాడ జాతీయ రహదారి సమీపంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను గతంలో చాలామంది కావాలని దరఖాస్తులు చేసుకుని ఉన్నారని తెలిపారు.అర్హత ఉన్న పేదలు అందరూ మిగిలిన ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.365 చదరపు అడుగులు గల సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు 435 చదరపు అడుగులు గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వ సబ్సిడీ పోను మిగిలిన మొత్తం బ్యాంకు రుణము ద్వారా ఇల్లు సొంతం చేసుకోవచ్చని తెలిపారు.365 చదరపు అడుగుల ఇంటి కొరకు లబ్ధిదారులు ముందుగా 25 వేల రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.3,15,000 లబ్ధిదారులు చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలిపారు. 435 చదరపు అడుగుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ముందుగా 50 వేల రూపాయలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ పోను రు.365000 బ్యాంకు లోన్ ద్వారా గాని, సొంతగా గాని చెల్లించవచ్చునని ఆయన తెలిపారు.

మాజీ ఎంపీటీసీ వెంకట రామ నాయుడు మృతి



విశాలాంధ్ర - సోమల : సోమల మండలం ఇరికిపెట్ట పంచాయతీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఎంపీటీసీ వెంకట రామ నాయుడు మృతి చెందారు. ఆయన భౌతికాయానికి పూలమాలవేసి సంతాపం తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి నూతన కాల్వ శ్రీనాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి సోమల సురేష్ జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఇరికిపెంట మాజీ సర్పంచ్ శ్రీనివాస నాయుడు పుంగనూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మునీశ్వర్, సోమల మండలం పార్టీ నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు.

హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టంపై ఎస్వి సిఈలో అధ్యాపకులకు అభివృద్ధి తరగతులు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి కరకంబాడి మార్గంలోని ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూ అనంతపురం ఆర్థిక ప్రోత్సాహంతో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగ ఆధ్వర్యంలో హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టం చాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ పై ఐదు రోజులపాటు అధ్యాపకులకు అభివృద్ధి తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య పవర్ సొల్యూషన్స్ అధినేత డాక్టర్ కె పవన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆటోమొబైల్ కంపెనీలు ప్రస్తుతం హైబ్రిడ్ వాహనాలపై తమ పరిశోధన మొదలు పెట్టారన్నారు. ప్రస్తుతం మన ఉపయోగిస్తున్న శిలాజా ఇంధనాల నిల్వలో భూమిలో మరింత కాలం ఉండబోవన్న సంగతి అందరికీ తెలిసిన సత్యమేనని అందుకే ఇప్పుడు శాస్త్రవేత్తలు సాంప్రదాయతల పనుల కోసం ప్రపంచవ్యాప్తంగా తమ పరిశోధన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇందుకు మూలంగానే మార్కెట్లో ఎలక్ట్రికల్ వాహనాలు పెరుగుతున్నాయని తెలిపారు. చాలామందికి ఎలక్ట్రికల్ మరియు హైబ్రిడ్ వాహనాల మధ్య తేడా తెలియక ఆందోళన చెందుతున్నారని హైబ్రిడ్ అంటే సాంప్రదాయ ఇంజన్ మరియు ఎలక్ట్రికల్ మోటార్ ఇంజన్ కలయిక అని చెప్పవచ్చు అన్నారు. ఇందులో పెట్రోల్ డీజిల్ తో నడిచే ఇంజన్ కి ఒక ఎలక్ట్రికల్ మోటార్ జత చేసి ఉంటుందని కొన్ని హైబ్రిడ్ వాహనాలు పూర్తిగా ఎలక్ట్రికల్ మోటార్లపై నడుస్తాయని కొన్ని వందనాలు ఇంజనీర్లు ఇంజనీర్లతో నడుస్తాయని హైబ్రిడ్ వాహనాలతో అధికారులు ఎంత ఉందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వాహనాలు ఇంజనీరింగ్ ఆవశ్యకత భవిష్యత్తులో మెండుగా ఉన్నాయన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పట్టభద్రులకు రానున్న కాలంలో ఈ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇటువంటి అధ్యాపకులకు అభివృద్ధి తరగతులు అధ్యాపకులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి వందకు మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా ఎలక్ట్రికల్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీదేవి ,డాక్టర్ కే కుమార్ వ్యవహరించారు.

జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని టిడిపి నేతలు మోహన్ రాజ్, సప్తగిరి ప్రసాద్, మేషక్ లు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీని వాసులకు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో పంటలన్నీ తుడిచిపెట్టుకుపోయాయని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పశు పోషణ సైతం రైతులకు భారంగా మారిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జిల్లాను కరువు ప్రాంతం ప్రకటించి రైతులను ఆదుకోవాలని విన్నవించారు.

అయోధ్య శ్రీరామ జన్మభూమిలో ప్రాణ ప్రతిష్ఠ భవ్యంగా జరగాలి-కమలానంద భారతి స్వామి

విశాలాంధ్ర - చంద్రగిరి: అయోధ్య శ్రీరామ జన్మభూమిలో జరగబోయే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం భవ్యంగా జరగాలని జనవరి 14 వ తేదీ నుండి 21వ తేదీ వరకు తిరుపతి రామచంద్ర పుష్కరిణిలో టీటీడీ సౌజన్యంతో అఖండ హనుమాన్ చాలీసా పారాయణాయ మహా యజ్ఞ సప్తాహ కార్యక్రమం జరుగిందని శ్రీ కమలానంద భారతి స్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నవంబర్ 26 మరియు 27వ తారీఖుల్లో రెండు రోజులు చంద్రగిరి నియోజకవర్గ ప్రాంతంలో కమలానంద భారతి స్వామి పర్యటిస్తున్నట్లు హనుమాన్ చాలీసా కార్యక్రమ భక్తులైన మేడసాని దీనదయాల్ పేర్కొన్నారు. 26వ తేది ఆదివారం చంద్రగిరి మండలం కొటాల గ్రామంలో రెండు గంటలకు, రాయలపురం మాతమ్మ దేవాలయంలో నాలుగు గంటలకు, చంద్రగిరి పుట్టాలమ్మ దేవాలయంలో 6 గంటలకు, 27వ తారీకు సోమవారం ఉదయం 7 గంటలకు ద్రౌపతమ్మ దేవాలయం పనపాకం గ్రామాల్లో పర్యటిస్తారని భక్తాదులు స్వామి యొక్క అనుగ్రహ భాషణం విని టీటీడీ నుండి ఇస్తున్న పుస్తక ప్రసాదం హనుమంతుడు వెంకటేశ్వర స్వామి ఉన్న లాకెట్ ను తీసుకొని దీక్ష తీసుకోవాలని దీనదయాల్ కోరారు.

ముక్కంటి ఆలయంలో ఈవో ఆకస్మిక తనిఖీలు

(ఫోటో 55)

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి కేవిస్ రామారావు శనివారం ఆలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శని త్రయోదశి కావడంతో స్వామి అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి క్యూలైన్లను పర్యవేక్షించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో తొక్కిసలాట లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దళారులు ఆలయంలోకి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈయన వెంట ఈఈ సూకరత్నం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నేడు పార్వతి సమేత అరుణాచలేశ్వర స్వామి కార్తీక పౌర్ణమి

విశాలాంధ్ర - సదుం: సదుం మండలం దిగువ జాండ్రపేట నందు వెలసిన శ్రీ పార్వతి సమేత అరుణాచలేశ్వర స్వామి దేవస్థానము నందు నేడు 26 -11 -2023 వ తేదీ ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు జరుగును దీపారాధన మహోత్సవము సాయంత్రం 7.00 గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగును. ఆలయ ధర్మకర్త మరియు గ్రామ ప్రజలు కార్యనిర్వాహకులు శ్రీమతి చింతపర్తి అరుణ ,శ్రీ చింతపర్తి సురేంద్ర రెడ్డి ఎల్ఐసి వారిచే నేడు జరగబోయే కార్తీక పౌర్ణమి ఎంతో ఘనంగా జరుగును.

ఎన్.బి.ఏ గా నిలిచిన చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రభుత్వ పాలిటెక్నిక్, చంద్రగిరి కళాశాలకు దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎక్రిడిటేషన్(ఎన్.బి.ఏ) మూడు సంవత్సరాలకు గుర్తింపు పొం దిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. సుకుమార్ తెలిపారు. గత నెల అక్టోబర్ 13, 14, 15 తేదీలలో ఎన్.బి.ఏ జాతీయస్థాయి బృందం మూడు రోజులపాటు కళాశాలలో పర్యవేక్షించి, వివిధ అంశాలపై తనిఖీలు నిర్వహించి అర్హత, అనుభవం, అంకితభావం కలిగిన అధ్యాపకులచే నాణ్యమైన విద్యా బోధన, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్, ఎన్ . సి. సి, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లలో కనపరిచిన ప్రతిభను మరియు కళాశాల మౌలిక సదుపాయాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ చంద్రగిరికి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ మూడు విద్యా సంవత్సరాలకు గుర్తింపు పొందిందని ఢిల్లీలోని ఎన్.బి.ఏ కార్యాలయం కళాశాలకు సమాచారం అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్. సుకుమార్ తెలియజేశారు. ఈ గుర్తింపు పొందటానికి కీలక పాత్ర వహించి, వివిధ సహాయ సహకారాలు అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ సి.నాగరాణి ఐ.ఏ.ఎస్, ఆర్జెడి ఏ.నిర్మల్ కుమార్ ప్రియ ,డిప్యూటీ డైరెక్టర్ అకడమిక్ కే.విజయ భాస్కర్ , కార్యదర్శి కె.వి. రమణ బాబు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. సుకుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్.బి.ఏ కోఆర్డినేటర్లు వి. ఫణి కుమార్ మరియు ఎం. రమ్య మాట్లాడుతూ తమ కళాశాలలో

గల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్లకు ఈ గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.నాగేంద్ర మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక, విద్య, సామాజిక, సాంస్కృతిక మరియు సేవ రంగాలలో విద్యార్థులు కనపరిచిన ప్రతిభకు దక్కిన గుర్తింపు ఇది అని సంతోషం వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి డాక్టర్ పి.భక్తవత్సలం దేశంలోనే ప్రతిష్టకరమైన ఎన్.బి.ఏ గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది లను మరియు విద్యార్థులను అభినందించారు. ఇందుమూలంగా విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ప్రతి ఇంటికి త్రాగునీటి వసతి కల్పించడమే ధ్యేయం: ఎంఎల్సీ

విశాలాంధ్ర - రామకుప్పం : ప్రతి ఇంటికి త్రాగునీటి వసతి కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆశయమని చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ అన్నారు ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని విజలాపురం పంచాయతీ కి చెందిన సంతగట్టు గ్రామంలో త్రాగునీటి సమస్య ను పరిష్కరించేందుకు భూమి పూజ చేసి బోరు డ్రిల్ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఇంటికి మీ ఎమ్మెల్సీ కార్యక్రమంలో స్థానిక ప్రజలు నీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు రావడం జరిగిందని తాను సమస్య ను జెడ్పీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లి జెడ్పీ నిధులు మంజూరు చేయడంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగిందని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం,

జెడ్పీటీసీ నితిన్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, ఉస్నిగానిపల్లి సర్పంచ్ నాగిరెడ్డి, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గణనాథుడి సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ జీఏడి సెక్రటరీ ఐఏఎస్ పోలా భాస్కర్, నెల్లూరు డి .ఆర్. ఒ. లవన్న కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఈవో వెంకటేశు స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం , తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండ పాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్ క్రీడల్లో విజేతగా డాక్టర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ టెన్నిస్ క్రీడల్లో విజేతగా నిలిచారు. నర్సాపూర్ లో జరిగిన ఆలిండియా టెన్నిస్ పోటీలలో శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ విన్నర్ కప్ గెలిచారు. అండర్ 70 ప్లస్ హైదరాబాదుకు చెందిన సాయిబాబుతో కలిసి విన్నర్స్ గా జంట మీద ఘనవిజయం సాధించారు. డాక్టర్ చంద్రశేఖర్ ఘనవిజయం సాధించి విన్నర్స్‌గా, రన్నర్స్‌గా నాలుగు కప్పులు సాధించడం పట్ల కాళహస్తిలోని క్రీడాకా రులు, క్రీడాభిమానులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రైతులు డ్రాగన్ ఫ్రూట్స్ ,మునగ పంటలు పండించండి

- ఏ పి ఓ .దినకర్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ఇరికిపెంట గ్రామంలోని సచివాలయంలో సర్పంచ్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో గ్రామసభ ను నిర్వహించారు. ఈ గ్రామసభ లో ఎ పి ఓ .దినకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ లో 2024 - 25 సం.నకు ప్రభుత్వం వారు మండలం లో 5 ఎకరాల లోపు భూమి ఉన్న ప్రతి రైతు తమ పొలం లో డ్రాగన్ ఫ్రూట్స్ ,మునగ పంటలు మరియు రోజా పూలు వంటి వాటికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందనితెలిపారు. అలాగే 18 సం.లు పూర్తి ఐన వారు ఉపాధి హామీ లో జాబ్ కార్డు పొందుటకు అర్హులు అని తెలిపారు.అంతే కాకుండా జాబ్ కార్డు కలిగిన వారు వారియొక్క పని దినాలను పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి. హరి నాథ్,కారుదర్శి.మేనక సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

శంకర్రావుపేట విద్యార్థికి రాష్ట్రస్థాయిలో కాంస్య పథకం

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని శంకర్రావుపేట జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న హరిహర కుమార్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో కాంస్య పథకం సాధించినట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వేదవతి తెలిపారు నవంబర్ 23,24 తేదీలలో పల్నాడు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో శంకరయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి హరి హర కుమార్ కాంస్య పథకం సాధించినట్లు తెలిపారు అండర్ 14 బాలుర 4ఐ100 రిలే లో హరి హర కుమార్ ద్వితీయ స్థానం సాధించారన్నారు ఈపథకంసాధించినవిద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

బాలలను పనిలో పెట్టుకోవడం నేరం

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు: బాలలను దుకాణం దారులు పనిలో పెట్టుకోవడం నేరమని పీలేరు కార్మిక శాఖ సహాయ అధికారి ఆనందబాబు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో శనివారం కార్మిక శాఖ అధికారులు దుకాణాలను తనిఖీ చేసి బాల కార్మికుల వ్యవస్థపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు సహాయపు అధికారి జగదీష్ బాబు, ఎంఈఓ లు సిద్ధరామయ్య ,పోకల తాతయ్య, సిఆర్ పీ అశ్రుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగులు దాడిలో రూ. 2 లక్షల పంట నష్టం

విశాలాంధ్ర- పులిచెర్ల- కల్లూరు:- పులిచెర్ల మండలం పాళెం పంచాయితీ కోటపల్లెలో శనివారం పంట పొలాలపై ఏనుగులు దాడి చేయడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కోటపల్లికి చెందిన రైతు ఉప్పుటూరి చంగల్ రాయులు కు చెందిన టమోటా పంటపై ఏనుగులు దాడి చేయడంతో రూ 2 లక్షలు పంట నష్టం వాటిల్లింది. పంట చేతికందే సమయంలో ఏనుగులు దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోయామని రైతు వాపోయాడు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

ఎం.ఎస్.ఇ.సి అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గుడిపాల : ఈ రోజు గుడిపాల మండల సమాఖ్య లో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేఖ దినం సందర్భంగా ఎమ్మెస్ఈసికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 25 నవంబర్ 2023 నుంచి 22డిసెంబర్ 2023 వరకు గ్రామసమాఖ్యల పరిధిలో జెండర్ హింసా కార్యక్రమాలు, బాల్యవివాహాలు, రక్తహీనత, బాలిక విద్య ఈ 4అంశాలపై లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి అవగాహన కార్యక్రమాలు జరుపబడుతాయని ఏపీఎం సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు ఎమ్మెస్ ఓబీలు ఈసీలు హాజరు అయినారు.

ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - గుడిపాల : 26 వ తేదీన జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ టి రూప్ కుమార్ మరియు, వైస్ ప్రెసిడెంట్ డీజే రమేష్, ఆదికేశవులు, మల్లెల శివ ఆధ్వర్యంలో గుడి పాల మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కానుంది. ఉదయం 9 గంటలకి చీలాపల్లి నుండి గుడిపాల వరకు బైక్ ర్యాలీ నిర్వహనతో మొదలై అనంతరం అంబే ద్కర్ విగ్రహానికి పూల హారాలతో సత్కరించి అనంతరం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించి అనంతరం జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి, అనంతరం ముఖ్య అతిధులు ప్రసంగించి మధ్యాహ్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రజలకు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు, ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ తరఫున హరిప్రసాద్ , రామదాసు చౌదరి, పొన్ను యుగంధర్ , ఆరని కవిత, దేవర మనోహర్ , టిడిపి తరఫున ఎమ్మెల్సీ దొరబాబు , పులివర్తి నాని , కాజూరు బాలాజీ , కటారి హేమలత , గురజాల జగన్మోహన్ నాయుడు అందరూ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

విద్యుత్ చౌర్య విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లి సబ్ స్టేషన్ క్రింద మండలంలోని అనేక చోట్ల విద్యుత్ అధికారులు ఎస్సీఈ డిపిఈ విభాగం వారు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు అదనపు లోడ్, విద్యుత్ చౌర్యం, మాల్ ప్రాక్టీస్ కనెక్షన్లను తనిఖీ చేసి కేసులు నమోదు చేశారు.

విద్యుత్ ఘాతుకానికి పాడి ఆవు మృతి

విశాలాంధ్ర - కార్వేటినగరం: విద్యుత్ ఘాతుకానికి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కోదండరామాపురం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కోదండరామాపురం గ్రామానికి చెందిన మురగయ్య కుమారుడు ఏళుమలై తన జీవనాదారం కోసం రూ.70 వేలు విలువ జేసే పాడి ఆవును కొనుగోలు చేసి పాలు పితికి జీవనం గడుపుతున్నారు. అయితే గ్రామానికి సమీపంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో చేతికి అందే విధంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మేతకు వెళ్లిన పాడి ఆవుకు తగలడంతో విద్యుత్ షాక్కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. దీంతో అప్పు చేసి కొనుగోలు చేసిన పాడి రైతు కుటుంబం వీధిన పడిందని అక్కడి వారు అన్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి చేతికి అందే విధగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ను ప్రజలకు ప్రాణాపాయం కలగక ముందే నిర్లక్ష్యాన్ని వీడి ఎత్తుల్లో ఏర్పాటు చేసి ట్రాన్స్ ఫార్మర్ చుట్టు కంచె ఏర్పాటు చేయాలని కోరారు.

భారత రాజ్యాంగము ప్రపంచంలో అత్యంత విశిష్టమైనది

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము, రాజనీతి శాస్త్ర విభాగము సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత విశిష్ట రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగ శాస్త్ర విభాగ అధిపతి ఎస్ కార్తీక్ మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విధులు మరియు బాధ్యతలు గురించి వివరించారు. అనంతరము ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థులకు భారత రాజ్యాంగం మీద క్విజ్ ప్రోగ్రాం ను నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు అందరి చేత భారత రాజ్యాంగ పీఠికను చదివించారు.ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపకులు సుబ్బారావు, స్వామి శివయ్య, విశ్వనాథరెడ్డి,భార్గవి, లావణ్య, జోగి ప్రసాద్, గోపికృష్ణ , విద్యార్థులు పాల్గొన్నారు.

27న గ్రీవెన్స్ డే రద్దు: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు : ఈ నెల 27 న సోమవారం జిల్లా కేంద్రంలో జరుగు గ్రీవెన్స్ డే ను అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి సమస్యల పరిష్కారం నిమిత్తం వ్యయ ప్రయాసలకు ఓర్చి అర్జీదారులు జిల్లా కేంద్రానికి రావద్దని ఆ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

----- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ -----

విశాలాంధ్ర – పుంగనూరు: పట్టణంలోని బసవరాజ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కుశని వారం రోజున న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సి పాల్ జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరకట్నం నిషేధం మహిళా చట్టాలపై విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని కోరారు 18 సంవ త్సరాల వయసు కలిగిన వారందరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని వాహనాలు నడపాలని సూచిం చారు మైనర్లు వాహనాలు నడపడం నేరంగా పరిగణించడం జరుగుతుందన్నారు మరి యు ముఖ్యంగా మద్యం సేవించి ఎటువంటి పరిస్థితిలో కూడా వాహనాలు నడుపుకుండా విద్యా ర్థులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు మహిళలను వేధించడం వివాహానంతరం వరకట్నం కోసం మహిళలను ఇబ్బంది పెడితే వరకట్న కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు విద్యార్థులు రేపటి పౌరులు కావున ఇప్పటినుండే మంచి నడవడికతో మంచితనంతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత మార్గంలో నడవడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాది శైలేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర –కార్వేటినగరం : అంగన్ వాడి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిసెంబర్ 8న నిరవధిక సమ్మె జీవ్రతం చేయాలని ఏఐటీయూసీ, సిఐటియు అనుబంధ అంగన్వాడి సంఘం నాయకులు పిలుపుమేరకు శనివారం అంగన్వాడి కార్వేటినగరం ప్రాజెక్టు, విస్తృత స్థాయి సమావేశం నాయకులు మమత, వేదమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 8న జరిగే సమ్మె చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. ఏపీలో అంగన్వాడి కార్యకర్తలకు కనీసం 26,000 ఇవ్వాలని రాష్ట్రంలో అంగన్వాడి అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ అమలు చేయాలని పదవీ విరమణ చేసిన వారికి 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నేడు అమలు చేయకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు,మినీ వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. అకాల మరణాలు దేశంలో 107వ స్థానంలో ఉందన్నారు. చిన్నారులకు మెరుగైన ఆహారం అందించే దిశగా బడ్జెట్ను కేటాయించాలదన్నారు. సర్వీస్ లో ఉండి మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో విజయ చెంచులక్ష్మి, లక్ష్మీ ప్రసన్న,సౌధామి, కార్యకర్తలు పాల్గొన్నారు. సిడిపిఓ కు సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని అందజేశారు.

మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర – గంగవరం: మండలంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ సదస్సు నిర్వహిం చడం జరిగిందని కరెస్పాండంట్ రవీంద్ర బాబు తెలిపారు.మదర్ థెరిసా ఇంగజ నీరింగ్ కళాశాల, విజయనగరం లెండి ఇంజనీరింగ్ కళాశాల, మరియు యు ఎస్ ఏ కాలిఫ్లోరినైనా యూనివర్సిటీ వారు సంయుక్త గా నిర్వహించడం జరిగింది. సదస్సులో టెక్నికల్ షిఫ్ట్, జాతీయ, అంతర్జాతీయ సెమినార్ పై 420రీసెర్చ్ పేపర్స్ ఆన్లైన్లో సమర్పించగా,80రీసెర్చ్ పేపర్స్ సదస్సులో సమర్పించారు. కార్యక్రమంలో జే యన్ టీ యు ఆచార్యులు సురేష్ బాబు, తిరుపతి ఐ ఐ టీ ఆచార్యులు అనిల్ కుమార్ లు విద్యార్థులలకు పలు విషయాలు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పసల కృష్ణయ్య

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: వైసీపీ శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శిగా పసల కృష్ణయ్యను నియమించారు. అదేవిధంగా పసల కృష్ణయ్యను జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కూడా నియమించారు. ఈ సందర్భంగా పసల కృష్ణయ్య మాట్లాడుతూ... తనకు ఈ బాధ్యతలు అప్పగించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలు మనస్సాక్షిగా నిర్వహిస్తానని తెలిపారు.

ఎస్‌హెచ్‌జి సభ్యులు సమాజంలో మార్పు తీసుకురావాలి

సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్

విశాలాంధ –చిత్తూరు : స్వయం సహాయక సంఘ సభ్యులు సమాజంలో మార్పు తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికారిక సంస్థ కార్యదర్శి కరుణకుమార్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య సమావేశం చిత్తూరు డిఆర్డిఏ వీడి తులసి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ఆకృత్యాల కు అడ్డుకట్ట వేయాలంటే సమాజం చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో స్వయం సహాయ సంఘ సభ్యుల పాత్ర కీలకంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో అనేక సామాజిక రుగ్మతలు దూరమయ్యాయి అన్నారు. సహజంగా మహిళలకు క్షమాగుణం ఎక్కువ అని స్త్రీ లేకపోతే విశ్వమే లేదన్న సత్యాన్ని అందరూ గుర్తించాలన్నారు . కూతురు కొడుకు విషయంలో వివక్ష ఉండకూడదన్నారు. భారత దేశంలో కుటుంబ వ్యవస్థకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఈ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు . ఆడ మగ అన్న తేడా లేకుండా మనిషిని మనిషిగా చూడాలన్నారు. అప్పుడే హింస లేని సమాజం ఏర్పడుతుందన్నారు. అయితే నేటి ఆధునిక ప్రపంచంలో ఇంకా అనేక చోట్ల బాల్య వివాహాలు చోటు చేసుకోవడం దారుణం అన్నారు. సమాజంలో ప్రస్తుత నెలకొన్న ఆకృత్యాలు అడ్డుకట్టు వేయాలంటే సంఘ సభ్యులు ప్రజలను చైతన్య చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో మార్పు మీతోనే సాధ్యమవుతున్న విషయాన్ని సంఘ సభ్యులు గుర్తించి సమాజం నెలకొన్న రుగ్మతులను రూపుమాపడానికి కంకణ బద్ధులు కావాలన్నారు. చిత్తూరు డి ఆర్ డి ఏ పి డి తులసి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నా యని వీటికి చరమగీతం పాడాలన్నారు. అనీమియా దేశంలో ఎక్కువగా ఉందని దీనిపై దేశ స్థాయిలో చర్చ కొనసాగుతుం దన్నారు. ప్రతి మండల సమాఖ్యలో ఈ విషయంగా చర్చ జరిగితే కొంతవరకు సామాజిక రుగ్మతలను నిర్మూలించవచ్చున్నారు. బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని వీటికి ఫుల్ స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు . ఈ విషయంగా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రజల్లో చర్చ జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు ఈ సందర్భంగా జెండర్ ఆధారిత హిం సకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంలో భాగంగా స్వయం సహా యక సంఘ సభ్యులు ర్యాలీతోపాటు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు వెంకటేష్, రవి ,ఏపీఎంలో సూరి, ఖాదరవల్లి ,అనురాధ, జ్యోతి, వైద్య ఆరోగ్యశాఖ చెందిన అధికారులు గాంధీ రెడ్డి, జయరాముడు, జిల్లా సమాఖ్య సంఘ ప్రతినిధులు, డి ఆర్ డి ఏ సిబ్బంది ,పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులు తల్లిదండ్రులతో సమానం

విశాలాంధ్ర – కార్వేటినగరం : వృద్ధాశ్రమంలోని వృద్ధులు తల్లిదండ్రులతో సమానమని వారి ఆశీర్వచనాలు ఎప్పుడు ఉండాలని మండల విద్యాశాఖ అధికారి ఎం విజయకుమార్ అన్నారు. శనివారం రాస్ వృద్ధాశ్రమంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎంఈఓ విజయకుమార్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.తను తల్లిదండ్రులతో పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతో షంగా ఉందన్నారు ఏమి ఒంట ఉపాధ్యాయులు రాబర్ట్,గిరి,గణేష్,రాస్ పర్యవేక్షకులు ప్రకాష్,వృద్ధులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర – కార్వేటినగరం: ' బాబు సూర్యుడి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కార్యక్రమం పంచాయతీ యూనిట్ నెంబర్ 13 బూత్ నెంబర్ 89లో కార్యక్రమం శనివారం టిడిపి సీనియర్ నాయకులు వాసు దేవరెడ్డి, జీడి నెల్లూరు బీజ సంఘం అధ్యక్షులు రవి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటబిడ్డ నీతి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం కింద చిన్నారికి ఏడాదికి 15000, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచి నీటి సరఫరా , అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కే సందాని, కిషోర్,హరి పాల్గొన్నారు..

విజయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర– చిత్తూరు: నగరంలోని విజయం సిబిఎస్ పాఠశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవం సాంఘిక శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజ్య సభ, పార్లమెంట్ శాసనసభ భవనాల సముదా యాలు తో పాటు సౌర కుటుంబం అయో ధ్య రామ మందిరం , భూ భ్రమణం వంటి నమో నా లను విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధి నేత తేజ మూర్తి డైరెక్టర్ శైలజ మూర్తులు రాజ్యాంగ దినోత్సవం సాంఘిక శాస్త్ర దినోత్స వాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ స్వరూపానంద స్వామి ఆశీస్సులు తీసుకున్న గురుస్వామి

విశాలాంధ్ర –పులిచెర్ల–కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట కు చెందిన కుమ్మర శాలివాహన సేవా సంఘం జిల్లా కమిటీ సభ్యులు చీమలమర్రి గురుస్వామి శనివారం శ్రీ స్వరూపానంద గిరి స్వామి ని కలిశారు. తిరుపతి జిల్లా శ్రీనివాస మంగాపురంలో శనివారం జరిగిన దైవ కార్యక్రమంలో స్వరూపానంద గిరి స్వామి చీమలమర్రి గురు స్వామి కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు.

జెడర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం

విశాలాంధ్ర– సదుం : సదుం మండల సమైక్య ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంలో భాగంగా క్యాంపెయిన్ మొదలు పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా మొదటి రోజు బస్టాండ్ సర్కిల్ నందు మానవహారం, సంఘ సభ్యుల ద్వారా జెండర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.సంఘ సభ్యులందరూ కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈరోజు ఈ కార్యక్రమాన్ని సదుం మండలం లో ఉన్నటువంటి అన్ని గ్రామ సమఖ్య పరిధిలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఆడపిల్ల లందరిని మ గ పిల్లలు తో సమానంగా పాటు ఉన్నత చదువులు చదివించాలని, ఆడపిల్లలకు పౌష్టికాహారం ఇచ్చి రక్తహీనత తగ్గించా లని, బాలికల అక్రమ రవాణాను నిర్మూలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో సి. సి లు సంఘ సభ్యులు, పం చాయతీలలో సర్పంచులు, ఎంపిటీసీలు, సంఘమి త్రలు, అంగ న్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

కాణిపాకంలో 8వ నంది జాతీయస్థాయి నృత్య రూపక మహోత్సవం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వర సిద్ధి వినాయక స్వామి దేవస్థానం కాణ పాకం ఆస్థాన మండపం నందు 8 వ నంది జాతీయ స్థాయి నృత్యరూపక మహోత్సవములు ఈరోజు శ్రీసాయి నాట్యాంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. శ్రీ సాయి నాట్యాంజలి డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ జాతీయస్థాయి నంది నృత్య మహో త్సవాలను కార్యక్రమాన్ని ఆలయ ఈవో వెంకటేశు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభిం చారు. సంస్థ అధ్యక్షులు పల్లంశెట్టి సురేష్ , నృత్య గురువులు వెంకట సుబ్ర హ్మణ్యం , మోహిద్దీన్ ఖాన్ , కమలా బాలాజీ, వేణుగోపాల్ , రామ మోహన్‌రావు, కామేశ్వరి, నళిని రమణ , శ్రీలక్ష్మి , అంగు మన్‌గుప్త , ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా మణిపురి నాట్య గురు అంగుమన్ గుప్త , పేరిణి నాట్య గురువు , ఒడిసి నాట్య కళా కారిణి అద్వితీయ భట్టాచార్య , మణిపురి డాన్సర్ సంతన్‌భాయ్ , కథక్ డాన్సర్ రిమిత పాల్ , మణిపురి డాన్సర్ అనిందిత మైండిల్, మణిపూర్ డాన్సర్ అంకిత విశ్వాస్ , మౌనిత పాల్ ఇంకా ఇతర నృత్య కళాకారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటేశు మాట్లా డుతూ ఈ సంస్థ వారు భారతీయ సంస్కృతి, సాం ప్ర దాయాలు , కళలు అంతరిం చిపో కుండా పది కాలాలపాటు గుర్తుండే విధం గా భరతనాట్యం, కూచి పూడి, జానప దం, మణిపురి , ఆంధ్ర నాట్యం , ఒడిసి, కథక్ , పేరిణి మొదలగు నృత్య ఉత్స వాలు నిర్వ హించడంచాలా అవసర మ న్నారు .ఈ కార్యక్ర మంలో దేశంలో పలు రాష్ట్రాల నుండి దాదాపు 200 మంది కళా కారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కాణిపాకం దేవస్థానం సహాయ సహకా రాలతో నిర్వ హించడం జరుగుచు న్నదని సంస్థ అధ్యక్షులు పల్లం శెట్టి సురేష్ తెలి పారు,.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతి థులుగా ఆలయ చైర్మన్ మోహ న్ రెడ్డి , ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, లక్ష్మీపతి ఎస్సీ జడ్ సి సి ప్రో గ్రాం కమిటీ మెంబర్ , హెల్త్ డైరెక్టర్ బాలాజీ అమ్మ దేవాల యం తరపున అన్నదానం అధికారి, విజయ్ భాస్కర్ మరి యుశ్రీసాయినాట్యాంజలికోఆర్డినేటర్లు,వాలంటీర్లుపాల్గొన్నారు.

ఎస్వీ యూనివర్సిటీ .హాస్టల్.ఎన్ ఎమ్ఆర్ ఉద్యోగులు

టైం స్కేల్ పోరాటానికి సిద్ధం కండి: ఏఐటీయూసీ

ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశంలో ఎన్.డి.రవి ,విశ్వనాథం పిలుపు

విశాలాంధ్ర -తిరుపతి : ఎస్వీ యూనివర్సిటీలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్స్ మరియు ఎన్ఎంఆర్ ఉద్యోగులు దాదాపుగా 630 మంది వరకు ఎస్వీ యూనివర్సిటీలో పనిచేస్తున్నారని వారికి జీతం 20100 ఇస్తున్నారని కొంతమందికే టైం స్కేల్ వర్తిస్తుంది కొంతమందికి టైం స్కేలు ఇవ్వటం లేదని ఎన్ ఎం ఆర్ ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి.యూనియన్ గౌరవ అధ్యక్షుడు విశ్వనాథంలు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఉన్న ఎన్ఎంఆర్ ఉద్యో గులకు అనేక సమస్యలు ఉన్నాయని సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ఉద్యోగస్తులందరూ ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని అందుకు ఏఐటియుసి సంపూ ర్ణమైన మద్దతు ప్రకటిస్తుందని మీ వెన్నంటే ఉండి సమస్యలు పరిష్కారమయ్యే వరకు కార్మికు లందరికీ టైం స్కేల్ వచ్చేవరకు పోరాటాలకు సన్నద్ధం కావాలి అని వారు పిలుపునిచ్చారు .అలాగే డిసెం బర్ 17 ,18 ,19 తేదీల్లో మూడు రోజులపాటు శ్రీకాళహస్తి పట్టణంలో ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు జరుగుతున్నాయని ఆ మహాసభల్లో కూడా ఎస్వీ యూనివర్సిటీ ఎన్.ఎం.ఆర్ కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాట కార్యక్రమానికి మద్దతు తెలిపే విధంగా చర్యలు తీసుకుంటామని వారు కార్మి కులకు హామీ ఇవ్వడం జరిగింది .ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ కె.వై.రాజా ,చంద్రశేఖర్ రెడ్డి నాయకులు మోహన్ రెడ్డి సుధాకర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు విద్యార్థి ప్రేమ్ కుమార్ కి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు మండల కేంద్రానికి చెందిన విశ్రాం తి ఉపాధ్యాయులు గోవిం దస్వామి ఎలిజిబెత్ దంప తులకు కుమారుడు ప్రేమ్ కుమార్ కి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవి ద్యాలయం, ఎలక్ట్రానిక్స్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గౌరవ డాక్టరేట్ పొం దారు."పవర్ ఎఫిషియెంట్ హైబ్రిడ్ సర్క్యూట్ టోపాలజీస్ ఫర్ హై స్పీడ్ ఫుల్ డూప్లెక్స్ చిప్ టు చిప్ ఇంటర్ కనెక్ట్స్" అనే సాంకేతిక అంశం మీద డాక్టర్ విజయశంకర్ పసుపురెడ్డి మరియు ప్రొఫెసర్ ఘనశ్యామ్ కృష్ణ సూపర్వైజర్లు ఆధ్వర్యంలో జూన్ 30వ తేదీన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంనకు ఆయ న థిసిస్ సమర్పించారు. ఈ సాంకేతిక అంశానికి సంబంధించి డాక్టర్ ప్రేమ్ కుమార్ చిప్ డిజైన్ తయారుచేశారు. ఆయన యూఎస్ఏ, సైప్రస్ మరియు స్కాట్లాండ్ పలు అంతర్జాతీయ సద స్సులో పాల్గొన్నారు. ప్రేమ కుమార్ గౌరవ డాక్టరేట్ పొందాడు. చిన్న వయసు నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి ఎదగడంతో తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని హిమశ్రీ ఎంపిక

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పులిచర్ల మండలం కావేటి గారి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని హేమశ్రీ అండర్ -14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ ఎం మంజువాణి తెలిపారు. చంద్రగిరిలో జరిగిన జిల్లా స్థాయి అండర్- 14 హాకీ పోటీలలో విద్యార్థిని హిమశ్రీ ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం ఉపాధ్యాయులు అభినందించారు.

వినాయక స్వామిని దర్శించుకున్న సినీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల



విశాలాంధ్ర - ఐరాల : స్వయంభువసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం సినీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కుటుంబ సభ్యులతో శనివారం కాణిపాకం విచ్చేశారు. వారిని టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అండర్ 17 కబడ్డీ పోటీలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ద్వారకనాద రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి: చౌడేపల్లిలో జరుగుతున్న అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలు అన్ని జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా తమ ఆటను ప్రదర్శిస్తున్నారు ముఖ్యంగా చిత్తూరు జిల్లాకు చెందిన బాలికలు కడప జట్టుపై అత్యధిక పాయింట్లు సంపాదించి మొదటి స్థానంలో నిలిచారు జిల్లాల నుంచి వచ్చిన అందరికీ భోజన వసతి త్రాగునీరు వసతి గృహాలు ఏర్పాటు చేశారు ఏ ఇబ్బంది లేకుండా పోలీస్ సిబ్బందిని ఆరోగ్య సిబ్బంది 108 వైద్యాధికారులను నియమించారు క్షణాల్లో ప్రథమ చికిత్సలు అందుబాటులో ఉండి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అందు బాటులోనే ఉన్నారు ఈ కార్యక్రమానికి అత్యంత ముఖ్యమైన వ్యక్తి కాపునాడు అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ పారిశ్రామికవేత్త పిల్లారిప్రకాష్ క్రీడాకారుడు లీలా కుమార్ నాగ్ సర్పంచ్ వరుణ్ పిడి రామచంద్ర ఉపాధ్యాయులు మురళి ఈశ్వరయ్య మణిరత్నం టీచర్ హరినాథ్దేవదానం వైసిపి నాయకులు వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిభిరం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో తిరుపతి యస్.వి. యూనివర్శిటి క్యాంపస్ నందు 25.11.2023వ తేది (శనివారం) ఉదయం 10 గం.లకు స్వచ్ఛంద రక్తదాన శిభిరంను విజయవంతంగా నిర్వహించారు.శ్రీ సునీల్ ప్రసాద్, యం. డబ్ల్యూ,ఓ, అడ్జటెంట్ వారి అభ్యర్ధన మేరకు నిర్వహించిన ఈ రక్తదాన శిభిరంనకు తిరుపతి యస్.వి. యూనివర్శిటి క్యాంపస్ విద్యార్థులు ఈ శిబిరానికి స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. అనంతరం రక్తదాన శిభిరంను నిర్వహించిన రక్తదాతలను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ అభినందించారు.స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డా.శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని ఉచిత బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు మరియు స్వచ్ఛంద రక్తదాన సేకరణ చేయడం జరిగింది.ఈ రక్తదాన శిభిరానికి బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 40 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా 37 మంది వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ డా.సురేష్ బాబు, డా.రవికాంత్, డా.జీవన్, నర్సింగ్ సిబ్బంది కె.రమాదేవి, చామండేశ్వరి, టెక్నిషియన్లు వై. వరలక్ష్మీ, యన్. అనిత, బి.గీత, కె.శ్రీదేవి, ఎం.ఎల్.టి. విద్యార్థిని. విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

"గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్-2023" సదస్సులో మెరిసిన శ్రీసిటీ

విశాలాంధ్ర- సత్యవేడు: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సిఐఎల్ ఎల్ ఇండి యన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఐజిబిసి తమిళనాడు ప్రభుత్వం యొక్క సంయుక్త ఆధ్వర్యంలో 'గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్-2023' సదస్సు చెన్నైలో ఈ నెల 23 నుండి 25 వరకు మూడు రోజులు జరిగింది. ఇందులో పరిశ్రమల ప్రముఖులు, విధానాల రూపకర్తలు,నిపుణులు పాల్గొని స్థిరమైన పద్ధతులు మరియు హరిత నిర్మాణకార్యక్ర మాలలోతాజా పురోగతులపైచర్చించారు. నికర జీరో కార్బన్ ఉద్గార లక్ష్యాలను సాధించే దిశగా భారతదేశ ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐజిబిసి దేశంలో మొట్టమొదటి 'నెట్ జీరో కార్బన్' (నికర జీరో కార్బన్)రేటింగ్ సిస్టమ్ ను సదస్సులో ప్రకటించింది.తిరుపతి జిల్లాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార కేంద్రమైన శ్రీసిటీ, జిబిసి 23స్టీరింగ్ కమిటీ మరియు ఎక్స్‌పో సబ్‌కమిటీ సభ్యులలో ఒకరిగా ఈ ఏడాది మార్చి నుంచి నిర్వహణ కార్యక్రమాల్లోపాల్గొంటోంది. స్పాన్సర్లుగా వ్యవహరించడంతో పాటు శ్రీసిటీ మరియు శ్రీసిటీలోని డైకిన్, బ్లూ స్టార్, థర్మాక్స్, హంటర్ డగ్లస్ తదితర పరిశ్రమలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నాయి. పచ్చదనం, తక్కువ కార్బన్ ఉద్గార భవనాలుఉత్పత్తులుసాంకేతికతలపై జరిగిన ఈ ఎక్స్‌పోలో, శ్రీసిటీ పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాలు, ఇక్కడ అమలు చేస్తున్న ఇతరఅనేక రకాల హరిత కార్యక్రమాలను ప్రదర్శించారు. అలాగే పరిశ్ర మలు,పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికిఇంధన-సమర్థవంతమైన సాంకేతికత, అధునాతన ఉత్పత్తి పద్ధతుల ద్వారారూపొందించిన తమ ప్రాజెక్టు నమూనాల నుప్రదర్శించాయి.ఈ కాన్క్లేవ్ లో, శ్రీసిటీలోని బ్లూ స్టార్ ప్లాంట్ ఉత్తమ పర్యావరణ అనుకూల స్మార్ట్ డిజైన్ ఉత్పత్తి కేంద్రంగా ఎంపికై, ఐజి బిసి గోల్డ్ రేటింగ్‌ను పొందింది.ఈ కార్యక్రమంలో శ్రీసిటీ పాల్గొనడంపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్

రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ, ఐజిబిసి గోల్డ్ రేటింగ్‌గుర్తింపు లభించి నందుకుబ్లూ స్టార్ బృందానికిఅభినందనలు తెలిపారు. నికర-సున్నా కార్బన్ ఉద్గార లక్ష్యాలు, గ్రీన్ బిల్డింగ్ డిజైన్‌లు, సుస్థిరత పద్ధతులు, విద్యుత్ మరియు నీటి సంరక్షణ వినూత్న విధానాల పట్ల నిబద్ధతను ప్రదర్శించడానికిఈ సదస్సు శ్రీసిటీకి, ఇక్కడి పరిశ్రమలకు మంచి వేదికగా ఉపయోగపడిందని అభిప్రా యపడ్డారు. సుస్థిర తాచర్యలను మరింత ముమ్మరం చేయడం ద్వారా శ్రీసిటీభవి ష్యత్తులోపారిశ్రామిక ప్రకృతి సంరక్షణకుసం బంధించి ఉత్తమ అభ్యసన మోడల్ గానిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావే శంలో శ్రీసిటీ జనరల్ మేనేజర్ (పర్యా వరణం) డాక్టర్ పి.వెంకటేశ్వరన్ మాట్లాడు తూ, సుస్థిర లక్ష్యాలను సాధించే దిశగా పరిశ్రమలు మరియు సామాజిక మౌళిక సదుపాయాల కుతగు రీతిలో స్థలం కేటా యించి వివిధ కార్యక్రమాలు చేపట్ట డంలో శ్రీసిటీ చిత్తశుద్ధినివివరి ంచారు. ప్రముఖ వ్యాపార కేంద్రంగా పురోగతి సాది స్తున్న క్రమంలోసమగ్ర వృద్ధి, కార్పొరేట్ కార్యాచరణ, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాలకుశ్రీసిటీ ఇస్తున్నప్రాధాన్య తనుస్పష్టం చేశారు.210 పరిశ్రమలతో గ్లోబల్ బిజినెస్ హబ్ గా అవతరించిన శ్రీసిటీ, హరిత భవనాలు, పునరుత్పాదక ఇంధనం,నీటి సేకరణ, వ్యర్థాల నిర్వహణ, జీవవైవిధ్య పరిరక్షణ వంటి పద్ధతులను అనుసరిస్తూ, ఆర్థిక, పర్యావరణ, సామాజిక ప్రయోజనాలను ప్రోత్సహించడం ద్వారా స్థిరమైన పట్టణాభివృద్ధికి చక్కని ఉదాహరణగా నిలిచింది.